వయసు మీరిన
ఆ యిద్దరూ
తమ కోరికను
ఎలా తీర్చుకున్నారు?

# తుమ్మెద-సంపెంగ

రావ్ు
కథ

వయసు రాకుండానే వ్యక్తురాలయిపోవాలని వెర్రి తొందరపడిపోయే వేశ్యాపుత్రిక లలా — చీకటి పడకుండానే వీధి దీపాలూ బజారు దీపాలూ ముందుగానే వెలిగిపోతున్నాయి తప్ప — నిజానికది కనుచీకటి వేళే.

సినిమాలకు పోయేవారు పోగా — రోడ్లు కొంచెం పలచగా ఉన్నాయి.

నడుస్తున్న అతను— ఆమెని చూశాడు. అంతే— అతని కళ్ళు మెరిశాయి. నిగనిగలాడే నల్లని తలకట్టు... ఎత్తుగా ఎగసిపడుతున్న చనుకట్టు... పచ్చగా మెరుస్తున్న వదనం.

పిటపిటలాడుతూ పసందయిన యవ్వనంలో ఉన్న ఈ పిట్ట నొక్కపట్టు పట్టగలిగితే — ఆనందమే ఆనందం. అనుభవమే అనుభవం. అదృష్టమే అదృష్టం.

అదే క్షణంలో ఆమె అతన్ని చూసింది. ఆమె కళ్లు తళుక్కుమన్నాయి. మనసు ముచ్చటపడిపోయింది. చక్కగా తీర్చిదిద్దినట్లున్న క్రాఫ్, సూటు... బూటు... టిప్ టాప్‌గా ఉన్నాడు.

ఇతన్ని తన కౌగిలిలోకి తీసుకోగలిగితే తన కోరిక... పంట పండిందే. తన తనివి తీరిందే! ఈ రోజుల్లో ఇలాటి యువకుడు...

అప్పటికే అతనామెను మనసులో వివస్త్రను చేసుకుని... ఆ నగ్న సౌందర్యాలను మనోనేత్రంతో వీక్షించేస్తూ... మానసిక వ్యభిచారం గావించేస్తూ... తన్మయమూ, పరవశమూ చెందిపోతూ... పెదవులను నాలుక చివరతో తడి చేసుకుంటున్నాడు—



సంకేతంలా.

ఆమె— తన మందహాసాన్నే మదనుని వలచేసి అతనివేపు విసిరింది.

అంతకంటే ఆకుపచ్చ జెండా... అంగీకారమూ ఇంకేం కావాలి?

ఆ వొంటరి మగవాడు— ఆ వొంటరి స్త్రీవేపు అడుగులు వేయసాగాడు. ఆమె—అతనివేపు!

ఆమె గుండె ఝల్లుమంటోంది. అతని నరం నరం జల్లుమంటోంది. అతనూ తనూ దగ్గరౌతూంటే—

ఆమె ముఖంలో సిగ్గూ సంకోచము. అతని ముఖంలో గర్వమూ ధీమా. ఇద్దరూ ఏొకరినుంచొకరు అమందానందానికాహ్వానం అందుకోడమూ అందుకు అంగీకరించడమూ జరిగిపోయాయి! ఒకరి నొకరు చేరుకున్నారు.

"కొంచెంసేపు బీచ్‌లోనో పార్కులోనో ప్రేమించుకుందామా... లేక..." అడిగాడతను.

"అలాటి ప్రేమ మరీ చిన్న పిల్లల వ్యవహారమనిపిస్తుంది నా మట్టుకు. మనం ముసిలివాళ్ళమని కాదుకానీ..." ఆగిపోయిందామె.

"నిజమే. నువ్వెంతో బాగా చెప్పావు. ఐస్ క్యాండీనీ చాక్‌లెట్‌నీ చూస్తూ కూర్చోడమూ వాటి గురించి పోచికలు మాటలాడుకోడమూ లైవ్ వేస్టే నా ఉద్దేశంలోనూ. మనం అంత చిన్నతనంలో ఏమీ లేముకదా. నేరుగా— సుఖంలోకి గదిలోకీ వెళ్లిపోడమే నాకూ నచ్చుతుంది." అన్నాడతనర్థవంతంగా. నిజానికతనికి మహా తొందరగా ఉం ది. ఈ యువతి తన గాలానికి తగలడం అదృష్టం. ఈ వరాన్ని— ఆలస్యం అమృతం విషం చేసుకోకూడదు.

ఈ యువకుడు మాంఛి హుషారుగానూ వేడిమీదా ఉన్నాడు. వేడిగా ఉన్నప్పుడే ఇనుముని సాగగొట్టాలి. అయాచితంగా తారసిల్లి యితన్ని ఎంతమాత్రమూ చేజార్చుకోకూడదు. ఇతనితో పొందు— మరపురానిందే ఔతుంది — అని సంబరపడుతూ —

"మీ పేరు? అహ... పేరులో పెన్నిధుందనికాదు... నా పేరు సుందరి" అంది.

"స్వీట్ నేమ్. నా పేరు మదన్".

"మరీ తియ్యని — చక్కని పేరు".

"మాటలతో కాలహరణం దేనికి? మీ యింటికి పోదామా?" అడిగేశాడు మదన్.

"మా యింటి దగ్గర కుదరదు. మీ యిల్లు?" జుత్తు సవరించుకుంటూ అంది — అతనివేపు ఓరగా చూస్తూ. కోరగా కవ్విస్తూ.

"మా యింట్లోనూ వీలవదు.? హోటల్‌కి పోదామా?" అని అతనడుగుతూంటే ... ంతిలో అతని పలువరుస తళుక్కుమంది. అది చూసి ఆమె — మరింత ఆరాటపడింది.

"లాడ్జికా? బాగుండదేమో. మనమా భార్యాభర్తలం కాము. గౌరవనీయులం. హోటలు రూములో ఏదయినా గొడవజరిగితే? మొదటాట విడిచేలోగా నేనన్నీ పూర్తి చేసుకుని యిల్లు చేరుకోవాలి..."

"నేనూను. ఆ... అన్నట్లు — దగ్గరలో ఓ మిత్రుడి యిల్లుంది. వాళ్ళావిడ యివాళ సినిమా కెళ్తుందని నిన్న అతను చెప్పినట్లు గుర్తు. అదృష్టమూ అవకాశమూ పరీక్షించుకుందాం".

"రిక్షాలో పోదాం. నడవలేకనుకునేరు? తాళలేక..." నవ్విందామె.

"ఈ పక్క సందే" అంటూ దారితీశా

డతను. చీకటి సందులోకి రావడమేమిటి, ఎక్కడ జారిపోతుందో అన్నట్లామె చెయ్యం దుకున్నాడు— అనుభవమూ ఆనందమూ ఈలాటి యవ్వనవతితోనే అని ఉవ్విళ్లూరిపో తూ. ఆమె కూడా కాదనలేదు సరికదా... తన వేళ్లతో అతని చేతిని బిగించసాగింది. ఆస్పర్శకు శరీరాలు వేడెక్కిపోతూంటే ఎలా గో ఆ యిల్లు చేరుకునే వరకూ వోపిక పట్టారు.

"ఆ గదిలో మీరు గడపొచ్చు. ఐతే— మా ఆవిడ సినిమా నుంచి వొచ్చేలోగా మీరు వెళ్లిపోవాలి—

దొడ్డిదారిన. మీరావిడ కంటపడ్డారో నా బతుకు బజారుపాలే. ఆవిడ తలతిక్కమనిషి అసలే. బజర్ చప్పుడవడమేమిటి, మీరు ఉడాయించెయ్యాలి". హెచ్చరించాడు యిం టి యజమాని. అతని షరతులన్నిటికీ తలూపేసి— గదిలో దూరిపోయి తలుపులు బిడాయించేసుకున్నారు వారు.

సరిగ్గా అప్పటికి అతని తల దురద వెయ్యసాగింది ఘోరంగా. చిత్రంగా— ఆమెకీని— అదేక్షణంలో!

"నువేమీ అనుకోకపోతే... శృంగారంలో జుత్తుపాత్రా తల పాత్రా ఎక్కువేమీ కాదు గా..." అంటూ తలమీది విగ్గుని తీసి టేబులు మీద పెట్టిందామె— ఇంతవరకూ వొచ్చాక యితనింకెక్కడికి పోగలడులే అని ధీమా వొచ్చినట్లు. ఆమె గుండునాతను వొక్కక్షణం వెర్రి మొహం వేసి చూసి...

"నిజమే. చికాకులో ఏం రసకేళి?" అంటూ అతను తననెత్తి మీద విగ్గునితీసి— ఆమె విగ్గు పక్కనే ఉంచాడు. టేబులుమీద — అలాటవకాశం కోసమే ఎదురు చూస్తున్న ట్లు. ఈసారి తెల్లబోవడం ఆమె వంతయిం ది. బట్టతలతో అతనూ, బోడిగుండుతో ఆమే ఒక్కసారి హాయిగా ఊపిరి పీల్చుకున్నా రు. విగ్గు బాధ నుంచి విముక్తి దొరికేసరికి ఒకరి నొకరు చూసుకుని— చాలా అర్థమైపో యినట్లు నవ్వుకున్నారు. అతను సూటూ



## లాయర్

"మోహిని మనం తొందరగా పెళ్లి చేసుకుందాం డియర్" పార్కులో అన్నాడు విజయ్.

"అలాగే ఈరోజే లాయర్ దగ్గరకు వెళ్తాను" చెప్పింది మోహిని.

"పెళ్లికి లాయర్ దగ్గరికెందుకు!" అడిగాడు విజయ్.

"మరి మా ఆయనకు విడాకులు ఇవ్వాలిగా!" తాపీగా అంది మోహిని.

—ఎస్. శక్తినాథ్ (బాపట్ల)

పై తీస్తూంటే— ఆమె చీరా జాకెట్టూ విప్పుకుంది. అతను తన కట్టుడు పళ్ళూ, కృత్రిమ మీసమూ తీస్తే— ఆమె తన పాడెడ్ బ్రా, పెటీ కోటూ తొలగించింది. ఇప్పుడిద్దరూ... సహజంగా... ఏమీ దాచుకోకుండా ఒకరి కెదురుగా మరొకరు నిలబడి ఉన్నారు

''తుమ్మెదకి— తలపండినా తమి తీరదు ఐతే ఏ సంపెంగ చూపయినా క్రూర తుమ్మెదమీదే. అందుకూ అలా యవ్వనపు వేషమూ, ముసుగూ.'' అన్నాడతను సంజాయిషీ ఇచ్చుకుంటున్నట్లు.

''కొన్ని పూలకి రేకులు వడలినా వాసనలూ, వాంఛలూ సమసిపోవు. ఐతే— తుమ్మెద ముసలిదైనా తాను వాలే సంపెంగ లేతదయి ఉండాలనుకుంటుంది. అందుకే ఆ విగ్గూ వేషమూ'' అందామె.

ఇద్దరూ తెలుసుకున్న దొంగలే.

చాలా జీవితానుభవాన్నీ, రసికతనీ రంగరించుకున్న ఆ వయసు మీరిన జంట— రాకరాక వొచ్చిన అవకాశాన్ని వృధా చేసుకోదలుచుకోలేదు. దంచినమ్మకి బొక్కిందే కూలి కదా? వాళ్ళిద్దరూ కబుర్లతోనే కాలహరణం చేసుకుంటున్నారనుకుంటే పొరపాటే. ఒక వేపు మాటలూ... మరోవైపు శృంగారపు ఆటలూ...

''ఓ చిత్రం చెప్పేదా?'' ఆమె అతని గుండెల మీద తన గుండెలాన్చి అంది.

''చెప్పుకుందుకూ... వినుకుందుకూ... సరదా చేసుకుందుకూ కదా మనం చెంత చేరింది?''

''మన మనుషుల ఆలోచనలూ అభిప్రాయాలూ అతి విచిత్రం. ముఖ్యంగా ముసలి వాళ్ళ గురించి. వయసు పైబడినా పళ్లూడక పోతే— మెచ్చుకుంటారు—''

''నడుము వొంగకపోతే— సెభాషంటారు.'' జత కలిపాడతను.

''శుభ్రంగా తిని తిరుగుతూంటే... పనులు చేస్తూంటే— అబ్బో అని ఆశ్చర్యపోతారు.''

''ముసలివాళ్లు వారి పనులు వారు చేసుకుంటే వహ్వా అంటారు.'' వొత్తాసు పలికాడామె పిరుదులని వొత్తుతూ.

''ఔనా! కాని... ముసలివారి జిహ్వాచాపల్యాన్ని అర్థం చేసుకోగలిగే వారే— ఈ చాపల్యాన్నీ, విషయలంపటాన్నీ మాత్రం వెక్కిరిస్తూ... వేళాకోళం చేస్తూ... అసూయగా ద్వేషంగా చూస్తూ... నేరస్తులనిలాగ చూస్తూ... ముసలి కాముకులని మూతి ముడుస్తారు.

ఏం? ఎందుకని? లాలస మాత్రం మనిషిలోనూ మనసులోనూ భాగం కాదూ? వాంఛ మాత్రం ఆరోగ్య లక్షణం కాదూ? కోరికను తీర్చుకునే ఓపిక ముఖ్యంకాని ఈడుతో పనేమిటీ?''

''ఔను. ఏ రోగమూ లేక... ఉప్పూ కారం తింటూ... ఉత్సాహంగా ఉండగలిగే మనుషులు ఏవయసు వారయినా, వృద్ధులయినా, వలపులో మాత్రం ఎందుకు వెనకబడాలి? ఆడకి మగమీదా, మగకి ఆడమీదా మనసుపోయి తనువు తహతహలాడాలేకాని వయసుతో నిమిత్తమేముంది? యవ్వనం వెళ్లిపోయిందని శరీరంలో ఆ భాగాలు ఊడిపోయాయా? ఊరుకుండిపోయాయా?

ఇప్పుడు కూడా కోర్కెకి తనువూ మనసూ ఎంత అల్లరని! భరించలేక యిలా బయటపడతాను''.

"నీమాటలు తిరుగులేని నిజాలు. నా ఉద్దేశమూ అచ్చంగా అంతే.'' అంటూ కార్యక్రమంలోకి దిగిపోయాడు.

బజర్ మోగేసరికి... త్రుళ్లిపడి... హడావిడిగా బట్టలూ విగ్గులూ వేసేసుకుని.. దొడ్డిదారిన బయటపడ్డారు. చీకటి సందులోంచి వెలుగు వీధిలోకి రాకుండానే విడిపోయారొకరు ఉత్తరంగానూ మరొకరు దక్షిణంగానూ.

నడుస్తూంటే—

"నన్ను యింటికి కాపలా ఉంచి అప్పుడప్పుడు సినిమాకి పోతారు మా చెల్లెలు కుటుంబం. వితంతువుకే సరదాలూ ఉండవని వాళ్ల ఉద్దేశం. నేను తయారై మగవేటకి వొస్తాను. బాధపడవలసిన దేమిటంటే— ఏ మగాడికేనా ఎంత వయసువాడికేనా— ఆడదనేసరికి కుర్రదే కావాలి. ఏం చేసేది? ఈ వయసులోనూ నాలో పక్వానికి నెలకీ కాముని పున్నమే...'' అంటున్న ఆమె కథ అతనికీ...

"కొడుకు దగ్గరుంటున్నాను. విధురుడిని. పెళ్ళాం పోయినా ప్రతాపం పోలేదు. పాత జ్ఞాపకాలు రెచ్చగొడతాయి. వీధిన పడతాను. ఈ వేషం బిగించకపోతే— నలభయ్యేళ్ల ఆడదీ తాతా అని పిలిచేస్తుంది తప్ప నా తపన అర్థం చేసుకోదు.

అంటూ అతని కథ ఆమెకీ—

మనసులో మెదలడం పూర్తయ్యేసరికి— వారు రోడ్డుమీదకి... విద్యుద్దీపాల వెలుగు పుంజాలలోకీ... జన సందోహంలోకీ వొచ్చేశారు.

